# మరణం

మరణం వేదనకరమైన అంశమైయుండవచ్చు, కాని దాన్ని మనం ఎదుర్కోవాలి. తానున్న స్థలంలో మరణం గూర్చి ప్రస్తావించడానికి ఒప్పుకొనని మనిషిని గూర్చి నేను విన్నాను. దాన్నిగూర్చి ఆలోచన చెప్పే ఏ సంబంధానైనా తెంచుకొనడానికి అతడు ప్రయాస పడ్డాడు, కాని చావకుండ అది అతనిని ఆపలేదు. అది కేవలం కల అని చెప్పడానికి వ్రాయబడిన పాటలన్నీ పద్యాలన్నీ ఉన్నప్పటికి, మరణానికి మాత్రం ముల్లుంది. అది ఘోరమైన నిజం. దానితో సంబంధం లేకుండా తప్పించుకోలేం. మన జీవితం మీద అది వ్రాయబడియుంది. భౌతిక మరణం అనే అంశానికి మన పతనం పరిమితి కాలేదు, లేఖనాల్లో ఆ పదానికి ఉన్న ప్రాధాన్యతను మనం గమనించుదాం.

## అందరు ఒకసారి మృతి చెందారు

ప్రజలందరు ఒకసారి మృతిపొందారు. ఎప్పుడు, ఎలా యిది సంభవించింది? ఒకడు పాపము చేసినప్పుడు, దేవుని దృష్టిలో అతడు నశించినవాడయ్యాడు. పాపం మరణాన్ని తెచ్చింది (యాకోబు 1:15). పాపంలో జీవించడమంటే, మరణంలో ఉండడమే (1 తిమోతి 5:6). మనుష్యులందరు పాపము చేసినందున (రోమా 3:23), ఈ భావంలో మనమందరం చనిపోయాం.

ఇది శిశువులకుగాని, చిన్న పిల్లలకుగాని చెందదనుకో, అయితే తన చర్యలకు బాధ్యులై లెక్క చెప్పవలసిన ప్రతివానికి వర్తిస్తుంది. శిశువులు పాపంలోనే చనిపోయినవారై పుట్టారని కొందరన్నారు. బైబిలు దానిని బోధించదు. “పాపము చేయువాడెవడో వాడే మరణమునొందునని” మనం చదువుతాం (యెహెజ్కేలు 18:4).

పాపమునకు బైబిల్లో కన్పించే నిర్వచనం (1 యోహాను 3:4; యాకోబు 4:17) మనం చేసే ఏదో ఒకటి, మనం చేయనిది ఏదో ఒకటి అని సూచిస్తుంది కాని – వారసత్వంగా పొందేదని చెప్పలేదు. ఏ వయస్సులో యిది వస్తుందో నేను చెప్ప ప్రయత్నించడంలేదు, ఎందుకంటే, వయస్సును గూర్చి బైబిలు ప్రత్యేకంగా సూచించలేదు. నిస్సందేహంగా, ఆయా సంఘటనలలో అది మారుతుంది.

ఇది మరణమని ఎందుకు సూచింపబడింది? ఎందుకంటే ఆత్మ దేవునినుండి దూరం చేయబడింది, మరియు అది శిక్ష విధింపబడే స్థితిలో ఉంది. ఆత్మ సంబంధమైన జీవంనుండి

అది వేరు చేయబడింది, దేవునితో ఉండే ఏకత్వంనుండి తొలిగించబడింది. దైవ ప్రేరేపితులగు లేఖకుల ప్రతిపాదనలనేకములు యిప్పుడు స్పష్టంగా ఉన్నాయి. అపరాధములచేత చచ్చినవారై యున్నారని పౌలు ఎఫెసీలోని క్రైస్తవులకు తెలియజేశాడు (ఎఫెసీ. 2:1). కొలస్సయులకు కూడా అతడు అదే సంగతిని ఎరుక చేశాడు (కొలస్సీ. 2:13). మరణంలోనుండి క్రైస్తవులు జీవంలోనికి దాటి వచ్చారని యోహాను చెప్పాడు (1 యోహాను 3:14). (తినవద్దని ఆజ్ఞాపించిన వృక్ష ఫలములను) ఆదాము హవ్వలు తిన్న దినమున వారు చచ్చారన్న విషయాన్ని యిది వివరించుతుంది. ఆత్మ సంబంధమైన మరణం అనే భావనను మనం గ్రహించినప్పుడు, ప్రభువైన యేసు చేసిన అద్భుతమైన ఈ ప్రతిపాదన మనకు తెలుస్తుంది. (ఆయన యిలా అన్నాడు) "మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది, ఇప్పుడే వచ్చియున్నది; దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 5:25).

పాపముచే మృతినొందిన ఒకవ్యక్తి, భౌతికంగా చావనైయున్న తన స్నేహితుని దర్శిస్తున్నాడు. దర్శించ వచ్చినవాడు గాఢమైన కనికరమును దయను కనుపరచుతున్నాడు, కాని చనిపోతున్నవాడు ఒక నమ్మకమైన క్రైస్తవుడు, తన కొరకు విచారించే వ్యక్తికంటే ఆ చనిపోతున్న క్రైస్తవుడే ఎంతో శ్రేష్ఠమైన స్థితిలో ఉన్నాడు.

## కొందరైతే రెండు సార్లు చచ్చారు

క్రైస్తవులమైన మనం అలా చేయడంవల్ల చచ్చాం. మొదటి చావైతే పాపంలో, పాపం విషయమై చచ్చినవారమై మనం క్రైస్తవులమైయ్యాం. "ఏలయనగా మీరు మృతిపొందితిరి" అని పౌలు అన్నాడు (కొలస్సీ. 3:3). రోమా 6:3, 4లో ఉన్న అద్భుతమైన మాటలను గుర్తుచేసికో, అక్కడ రోమాలోని క్రైస్తవులు పాపంలో ఎందుకు తమ జీవితాన్ని కొనసాగించడంలేదో పౌలు చూపుతున్నాడు. దేవుని కుమారులుగా వారున్న వెనుకటి సమయంవైపు అతడు చూపుతున్నాడు. బాప్తిస్మమువలన వారు క్రీస్తు మరణములోనికి సమాధి చేయబడి, నూతన జీవం పొంది నడుచుకొనడానికి వారు లేపబడినట్టు అతడు చెప్పాడు. బాప్తిస్మం పొందేవరకు ఈ నూతన జీవం రాదన్న విషయాన్ని అది తప్పక చూపుతోంది, అది మరణంగా ఎందుకు సూచింపబడింది? ఎందుకంటే, దేవుని పిల్లలవ్వ డంలో, మనం మన గత పాప జీవితంనుండి మనలను మనమే వేరు చేసికొంటాం. పాత పురుషుడు సిలువ వేయబడ్డాడు.

## భౌతికంగా అందరు చస్తారు

"మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ. 9:27); "... ఆదామునందు అందరు ... మృతిపొందుచున్నారో ..." (1 కొరింథీ. 15:22). ప్రాణం దేహాన్ని విడిచినప్పుడు కలిగే భౌతికమైన మరణమిది. "ప్రాణంలేని శరీరము మృతమై" యుంది (యాకోబు 2:26).

ఈ మరణ శాసనం ప్రతి మానవ జీవిమీద ఉందనియు, త్వరలో అది వానిని

చంపుతుందనియు అనేకమంది జనులు గుర్తించడం కష్టంగా ఉండవచ్చు. జీవితం కొద్దిపాటి కాలందేననియు, మరణము నిశ్చయమైనదనియు మనస్సులో నాటించు కొనడానికి బైబిలు చాలా చిత్రాలను ఉపయోగించింది. “మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే. అది త్వరగా గతించును మేము ఎగిరిపోవుదుము” (కీర్తన. 90:10). కొద్ది కాలంలోనే, మనలో ప్రతి ఒక్కరం మరువబడిన మృతుల నిద్రను నిద్రిస్తాం. అదృశ్యమైన మరో లోకానికి అది దూరమైంది కాదు. శరీరమనే కేవలం ఒక తెర మాత్రమే మనలను వేరు చేస్తుంది. నిమిషములో, ఒక రెప్పపాటునే, మనం అక్కడ ఉంటాం. ఏదోయొక రోజున ఈ శత్రువును క్రీస్తు ప్రభువు నశింపజేస్తాడు (1 కొరింథీ. 15:26), అయితే అప్పటివరకు, ప్రజలందరు భౌతికంగా మరణించవలసిందే.

## కొందరు “రెండవ మరణము” నెదుర్కొంటారు

మనం చర్చించే ఆఖరి మరణాన్ని లేఖనాలు “రెండవ మరణం” అని పిలిచాయి (ప్రకటన 20:14; 21:8). అది నిత్య మరణం. అది మరణమని ఎందుకు పిలువబడింది? మరలా, దాని భావము యెడబాటు అనేదే; నశించినవారు దేవునినుండియు, ఆత్మ సంబంధమైన జీవమునుండియు శాశ్వతంగా వేరు చేయబడతారు. ఈ మరణమునుండి పునరుత్థానముండదు. అది సజీవమైన మరణం, చనిపోయే జీవితం. క్రీస్తుకు విధేయులు కానివారికి నిత్య ఉనికి ఉంటుంది, కాని నిత్య జీవముండదు. జీవమంటే దేవునితో ఏకమైయుండడం.

## ముగింపు

క్రీస్తు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు గలవాడై యున్నాడు (ప్రకటన 1:18). ఆయన మరణాన్ని జయించి, దానిపై అధికారం కలవాడై యున్నాడు. నేను చెరసాలలను దర్శించాను, కాని దాని తాళపు చెవులు తన చేతనున్న వానితో నేను ఎంతసేపు నడిచానో అంతసేపు నాకు భయము లేదు. ప్రభువు యోహానుతో యిలా అన్నాడు, “ఇదిగో … తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి.” తాళపు చెవులు గలవానితో నడిస్తే భయముండదు. క్రీస్తు ప్రభువు మనకు స్నేహితుడైయుండి, మనము ఆయనకు నమ్మకముగా ఉన్నట్టయితే, “మరణాంధకారపులోయలో సంచరించినా” ఏ అపాయమునకు భయపడనవసరముండదు (కీర్తన. 23:4). ఆయన దుడ్డుకర్రయు ఆయన దండమును మరియు తాళపు చెవులు – మనలను ఆదరిస్తాయి.